ChimataMusic.com

## జయీభవా.. విజయీభవా..

**చిత్రం: దానవీరశూరకర్ణ (1977)**

**పాడినవారు: S P బాలు, G ఆనంద్**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు**

---

**పల్లవి:**

జయీభవా.. విజయీభవా..

జయీభవా.. విజయీభవా..

చంద్రవంశ పాదోధిచంద్రమా..

కురుకుల సరసీరాజహంసమా..

జయీభవా.. విజయీభవా!!

**చరణం 1:**

ధన్య గాంధారి గర్భ సుక్తిముక్తాఫలా..

మాన్య ధృతరాష్ట్ర తిమిర నయన తేజస్ఫలా.. ఆ.. ఆ..

ధన్య గాంధారి గర్భ సుక్తిముక్తాఫలా..

మాన్య ధృతరాష్ట్ర తిమిర నయన తేజస్ఫలా..

దిగ్గజ కుంభ విదారణచణ శతసోదర గణపరివేష్ఠితా..

చతుర్దశ భువన చమో నిర్దళన చతుల భుజార్గళ శోభితా!!

జయీభవా.. విజయీభవా!!

## <u>చరణం 2:</u>

కవిగాయక నటవైతాళిక సంస్తూర్య మాన విభవాభరణా..

నిఖిల రాజన్య మకుట మణిఘృణీ నీరాజిత మంగళచరణా..

మేరు శిఖరి శిఖరాయమాన గంభీర ధీరగుణ మానధనా..

క్షీర పయోధి శరణ్య విమల విస్తార యశోధన సుయోధనా!!

గజనాస్వగండ జయహో..

గండరగండ జయహో..

అధిరాజకేతనా జయహో..

ఆశ్రితపోషణా జయహో..

జయహో.. జయహో.. జయహో!!